కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో మంగళవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 43, వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 65, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 21, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 45, కాలీఫ్లవర్ 28, దొండ 40, చిక్కుడు 70, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 65, ఆలుగడ్డ 38, కీరా 25, దోసకాయ 21, సొరకాయ 15, పొట్లకాయ (1) 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 54, చింతపండు 140గా ఉన్నాయి.

ఎంఈడీ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 24 : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

నేడు పెంపుడు జంతువులకు ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరం

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పెంపుడు జంతువులతోపాటు వీధి కుక్కలకు ఉచితంగా బ్లూక్రాస్ సొసైటీ సౌజన్యంతో ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని నార్త్ ఎన్‌సీఎల్ కాలనీ పార్కులో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శ్రీహరి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇండ్లలో పెంచుకునే పెంపుడు జంతువులకు వ్యాక్సినేషన్‌ను వేయించుకోవాలని, దీంతోపాటుగా వీధి కుక్కలకు సైతం ప్రత్యేక వ్యాక్సినేషన్‌ను వేయడం జరుగుతుందని, వివరాలకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.జానీ 85550 52118 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

26న లైట్ హౌస్‌లో జాబ్ మేళా

మాదాపూర్, సెప్టెంబర్ 24: నిరుద్యోగ యువత కొరకు జీహెచ్‌ఎంసీ సహకారంతో కొనసాగుతున్న చందానగర్ లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్‌లో ఈనెల 26న జాబ్‌మేళా నిర్వహించనున్నారు. లైట్ హౌస్ స్కిల్లింగ్ సెంటర్‌లో హైదరాబాద్‌కు చెందిన వివిధ కంపెనీలకు(రిటైల్, బ్యాంకింగ్, లాజిస్టిక్స్, ఫార్మసీ, సేల్స్, ఐటీ, నాన్‌ఐటీ) చెందిన ప్రతినిధులు హాజరై ఎంపిక చేయనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్ మీడియట్, డిగ్రీ, బీటెక్, పీజీ, ఇతర అవసరమైన విద్యార్హతలు కలిగిన విద్యావంతులైన నిరుద్యోగ యువత జాబ్‌మేళాకు హాజరుకావచ్చు. అభ్యర్థులు వారి ఆధార్ కార్డ్, అప్‌డేట్ చేసిన రెజ్యుమ్‌లు 3 సెట్‌లు తీసుకురావాలని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన వారికివారి అర్హతను బట్టి ఎంపిక చేసిన కంపెనీలను బట్టి రూ.15 వేల నుంచి రూ.35వేల వరకు జీతం ఉంటుందని, వివరాలకు 86881 00660 నంబర్‌లో సంప్రదించాని కోరారు.

ఇద్దరు అదృశ్యం

రవినీత్‌గుప్త(ఫైల్)

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 24: వేర్వేరు చోట్ల ఇద్దరు అదృశ్యమయ్యారు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన ప్రకారం.. అస్‌బెస్టాస్‌కాలనీలో నివాసముండే అమరావతి రవినీత్‌గుప్త(23) ప్రైవేటు ఉద్యోగి. కొంత కాలంగా ఆర్థిక సమస్యలున్నాయి. ఈనెల 14న ఉద్యోగం పనిమీద మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోగా.. అతిడి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తున్నది. అతడి ఆచూకీ కోసం ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో అతడి సోదరుడు ఉదయశంకర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

మరో ఘటనలో..

ఆంజనేయులు

జగద్గిరిగుట్ట శ్రీనివాసనగర్‌లో నివాసముండే ఆంజనేయులు(23)కు మియాపూర్‌లో తుక్కు దుకాణం ఉన్నది. ఈనెల 22న షాప్ వద్దకు అనిచెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఫలితం లేకపోయింది. దీంతో అతడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కొండాపూర్, సెప్టెంబర్ 24 : అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సయ్యద్ ఆజామ్ అనే వ్యక్తి వద్ద నల్లగండ్లలోని జీహెచ్‌ఎంసీ పబ్లిక్ టాయిలెట్స్‌లో క్లీనింగ్ పనులు చేస్తున్న అమర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కాగా స్పృహ తప్పిపోయిన అమర్‌ను పరిచయస్తులు చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అమర్ అనాథని, అతనికి ఎవరులేరని స్థానికులు తెలిపారు. సయ్యద్ ఆజామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అమృత్‌నగర్‌తండా వాసులకు డబుల్ ఇండ్లు ఇవ్వాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


జడ్సీ అపూర్వ చౌహాన్‌తో కలిసి అమృత్‌నగర్ తండాలో పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబర్ 24 : అమృత్‌నగర్ తండా వాసులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి ఆయన ఫతేనగర్ డివిజన్ పరిధి అమృత్‌నగర్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమృత్‌నగర్‌తండాలో 130 కుటుంబాలు జీవనం గడుపుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో వారిలో కొంతమంది తండా వాసులకు లాటరీ ద్వారా ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. గత కొన్నేండ్లుగా నాలా పక్కన గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న తండా వాసులకు ప్రభుత్వం ఇండ్లు కేటాయించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తండావాసులు గుడిసెలలో నివాసముంటూ కూలి నాలి చేసుకొంటూ జీవనం గడుపుతున్నారని తెలిపారు. వర్షా కాలం వచ్చిందంటే చాలు తండా వాసులు బయపడుతూ బతకాల్సిన దుస్థితి నెలకొందన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసముండే వాళ్లకు ఇండ్లు కేటాయించిన మాదిరిగానే తండాలో నివసించే మిగిలిన వారి కుటుంబాలకు ఇండ్లు కేటాయించాలని సూచించారు. మిగిలిన కుటుంబాల బాధితులకు కైత్లాపూర్‌లో ఇండ్లు కేటాయించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. గతంలో ఎంపీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి తండా ప్రాంతాన్ని పరిశీలించారని గుర్తు చేశారు. తండా వాసుల పట్ల సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి తండా వాసులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు భిక్షపతి, గౌడ్ నాయక్ బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన రాంప్రసాద్ కుటుంబసభ్యులకు రూ.3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసీ లెటర్‌ను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అనారోగ్యంతో వైద్యశాలలో చేరి ఆర్థిక ఇంబందులు పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం సహాయనిధి భరోసా

నిధుల మంజూరు పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మియాపూర్, సెప్టెంబర్ 24: సీఎం సహాయనిధి పథకం పేదల ఆరోగ్యానికి భరోసాగా నిలుస్తున్నదని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఈ పథకం సాయంతో ఎందరో పేదలు తమ అనారోగ్యాలను నయం చేసుకుని కుటుంబ పోషణతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీకి చెందిన శివనందుని చైతన్యకు సీఎం సహాయనిధి పథకం కింద రూ.5లక్షలు, మాదాపూర్ డివిజన్ సాయినగర్ కాలనీకి చెందిన ఈశ్వర్‌కు రూ.లక్ష ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే గాంధీ మంగళవారం తన నివాసంలో బాధిత కుటుంబాలకు అందించారు. కార్యక్రమంలో రఘునాథ్ యాదవ్, ప్రసాద్, సాంబశివరావు, శ్రీనివాస్, ప్రసాద్, శ్రీనివాస్, పురేందర్‌రెడ్డి, సైదేశ్వర్, ప్రశాంత్, సంపూర్ణ పాల్గొన్నారు.

ఫంక్షన్‌హాల్, పార్కు పనులను పరిశీలన

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్‌నగర్‌లో రూ.3కోట్లతో నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్, చిన్నారుల పార్కు పనులను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతతో కృషి చేస్తున్నామన్నారు. వేడుకలకు ఫంక్షన్ హాల్ వేదికగా నిలుస్తుందని, చిన్నారుల ఆటపాటలకు పార్కును సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులకు సూచించారు. కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.

గణితంపై అభిరుచిని పెంపొందించాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో హరిశ్చంద్ర

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: విద్యార్థులకు గణితంపై అభిరుచి పెంపొందించే విధంగా తరగతి గదిలో బోధన సాగాలని కూకట్‌పల్లి మండల ఎంఈవో హరిశ్చంద్ర అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి స్కూల్ కాంప్లెక్స్‌లో కూకట్‌పల్లి, బాలానగర్, కుత్బుల్లాపూర్, బాచుపల్లి మండలాలకు చెందిన గణితశాస్త్ర ఉపాధ్యాయులకు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(ఎస్ఏఎస్), లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(ఎల్ఐపీ)లపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన హరిశ్చంద్ర మాట్లాడుతూ.. గణితాన్ని సులభ పద్ధతుల ద్వారా బోధించి విద్యార్థులకు గణితం పట్ల అభిరుచిని పెంపొందించే విధంగా బోధన సాగాలన్నారు. జాతీయ స్థాయిలో జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు ఉండేలా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కిషన్, కాంప్లెక్స్ నోడల్ అధికారి నరేందర్ రెడ్డి, గణిత శాస్త్ర రిసోర్స్‌పర్సన్స్ హరిణి, పర్మగళ్ల నర్సింహులు, 67 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి


తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ సమావేశానికి తరలివెళ్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24: కూకట్‌పల్లి డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు ఆధ్వర్యంలో భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు తరలివెళ్లారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారం లేకపోయిన బీఆర్ఎస్ పార్టీ బలంగానే ఉందని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి యువకులు, మహిళలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మారిన పరిస్థితుల దృష్ట్యా.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు సైనికుల్లా పని చేయడానికి సద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదిస్తారని, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు నర్సింహ, తడకల రాజిరెడ్డి, యాదగిరి, మహేశ్, ఎస్‌వీ శెట్టి, రఫీక్, దీపక్, స్వప్నరెడ్డి, లీలమ్మ, జయమ్మ, నిర్మల, రాజేశ్వరి, బేబి ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

జీడిమెట్ల, సెప్టెంబర్ 24: ఉరేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన పోలోజు క్రిష్ణసాయి(24) చింతల్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో కిరాయికి ఉంటూ ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. మంగళవారం తన రూమ్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.కాగా, మృతుడు ప్రేమ విషయంలో మనస్థాపం చెందినట్లు సమాచారం.

అభివృద్ధికి నోచుకోని సర్వే ఆఫ్ ఇండియా

మాదాపూర్‌లోని సర్వే ఆఫ్ ఇండియా ఏండ్లు గడిచినా అభివృద్ధికి నోచుకోలేదని మాదాపూర్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ అన్నారు. మదాపూర్ డివిజన్ పరిధిలోని సర్వే ఆఫ్ ఇండియాలో మంగళవారం స్థానిక పార్టీ నాయకులు, స్థానికులతో కలిసి ఆయన పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రవి నాయక్, రఘువర్ధన్‌రెడ్డి, రంగస్వామి, యాదగిరి, శివ సుమన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, మహేందర్, విజయరెడ్డి, మహేశ్, శివ, సురేశ్, శ్రీధర్ తదితరులు ఉన్నారు. – మాదాపూర్, సెప్టెంబర్ 24

మైహోం భూజా నూతన సంక్షేమ కమిటీ ఎన్నిక

కొండాపూర్, సెప్టెంబర్ 24: రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని మైహోం భూజా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా డాక్టర్ నాని రాజు(అభయ్), ఉపాధ్యక్షురాలిగా మాధవి సిద్దం(ప్రగతి), జనరల్ సెక్రటరీగా విద్యారెడ్డి, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఓ కుమార్, ట్రెజరర్‌గా గౌరవ్ సోనీ, జాయింట్ ట్రెజరర్‌గా కళా తాటికొండలు, సభ్యులుగా రామక్రిష్ణరావు, సంజయ్ సింఘ్వి, డాక్టర్ టీవీ శ్రీనివాస్, జ్యోష్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాని రాజు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అసోసియేషన్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు అన్ని విధాల అందుబాటులో ఉంటూ సహకరిస్తానన్నారు.

తిరుపతి లడ్డూ ప్రసాదం పవిత్రతను కాపాడాలి

తిరుమల తిరుమతి దేవస్థానంలో వేంకటేశ్వరస్వామి లడ్డూ పవిత్రతను కాపాడాలని, లడ్డూ ప్రసాదం కల్తీ జరిగిందన్న విషయంలో నిజనిర్ధారణ జరిపి.. బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కూకట్‌పల్లి బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. తిరుపతి దేవస్థానంలో లడ్డూ ప్రసాదంలో జరిగిన అపచారాన్ని ఖండిస్తూ... సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఇన్‌చార్జి కాంతారావుతోపాటు పరిరక్షణ కమిటీ సభ్యులు వేంకటేశ్వరస్వామి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు గండు వినోద్‌కుమార్ గౌడ్, సంస్థ కన్వీనర్ మధుగౌడ్, శివరామకృష్ణ, గణపతి, వేణుగోపాల్, రవి, లక్ష్మి తదితరులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 24

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలి

అభివృద్ధి ప్రణాళికపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పేట్ బషీరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో సమీక్షలో చర్చిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి పని చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్-గాజులరామారం సర్కిల్ పరిధిలో రూ. 93 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులతో పాటు త్వరలో మరో రూ.46 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. లింక్‌రోడ్లు, చెరువుల సుందరీకరణ, వైకుంఠధామాల అభివృద్ధి, వరద నీటి కాల్వల నిర్మాణం, క్రీడామైదానాల అభివృద్ధి, పార్కుల సుందరీకరణ, జంక్షన్ల సుందరీకరణ, బతుకమ్మ ఘాట్‌ల నిర్మాణం, రహదారుల అభివృద్ధితో పాటు ఇతర అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజా సంక్షేమంతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అధికారులు పక్కా ప్రణాళికలతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హ్యూమన్‌రైట్స్ ప్రతినిధులమంటూ

అక్రమ వసూళ్లు

ఇద్దరు మహిళలపై కేసు నమోదు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ నుంచి వచ్చామంటూ ఓ హోటల్‌లో తనిఖీలు చేపట్టి అక్రమంగా వసూళ్లకు పాల్పడేందుకు పూనుకున్న ఇద్దరు మహిళలపై మంగళవారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

సీఐ విజయ్‌వర్ధన్ తెలిపిన ప్రకారం.. మలక్‌పేట్ ప్రాంతానికి చెందిన బొగ్గుల సునీత(50), రావునగర్ కాలనీ సికింద్రాబాద్‌కు చెందిన నీలి విజయలక్ష్మి(58) సుచిత్రలో ఈనెల 23న గిస్మత్ మండికి వెళ్లారు. అందులో తాము ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్‌రైట్స్ ఇచ్చామని, హోటల్ లోపల భాగం శుభ్రంగా ఉందా, వంట గదికి వెళ్లి పరిశీలించిన అనంతరం పరిసరాలు సరిగా లేవని హోటల్ సీజ్ చేస్తామంటూ యజమానిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు బాధితుడు సమాచారం ఇవ్వడంతో వారిని పట్టుకొని విచారించగా నకిలీ వ్యక్తులని తేలిందన్నారు. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా, గతంలో సైతం ఇతర హోటళ్ల వద్ద ఇలాంటి వ్యవహారాలు చేపట్టినట్లు తెలిపారు.

గణేశ్‌నగర్‌లో ఉచిత దంత వైద్య శిబిరం

కుత్బుల్లాపూర్ గణేశ్‌నగర్‌లో లార్డ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని లైన్స్ జీఆర్ సుజాత, లైన్ సుస్మీత, లైన్ రాజేశ్వర్, డాక్టర్ ప్రపుల్ల, శ్రీనివాస్ హాజరై ఉచితంగా దంత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు లైన్ డాక్టర్ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని కోరారు. ఫాదర్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసిన ఆశవర్కర్లు, ప్రజలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24: ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు.దండముడి ఎంక్లేవ్‌లోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ఆశవర్కర్లు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇంటింటా పార్టీ సభ్యత్వం

కొంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇంటింటా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ నాయకత్వం పట్ల మరింత విశ్వాసంతో ఉత్సాహంతో పార్టీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రతినిధులు పొత్తూరి మాధురిశివాజీరాజు, సెన్సార్‌బోర్డు సభ్యురాలు సరితారావు తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 24

స్టడీ టూర్‌లో కార్పొరేటర్లు

జీహెచ్‌ఎంసీ అధికారిక పర్యటనలో భాగంగా మేఘాలయ రాష్ట్ర రాజధాని షిల్లాంగ్ స్టడీ టూర్‌కు నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డితోపాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు దొడ్ల వెంకటేశ్ గౌడ్, నార్నె శ్రీనివాస్‌రావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మాధవరం రోజాదేవి, మంజులరెడ్డి హాజరయ్యారు. షిల్లాంగ్ మున్సిపల్ బోర్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ల బృందం పర్యటిస్తూ శానిటేషన్, పచ్చదనం, రోడ్ల నిర్వహణ, ప్రజారోగ్యం సహా పలు అంశాలను పరిశీలించారు. – మియాపూర్, సెప్టెంబర్ 24

ప్రగతినగర్‌లో స్వచ్ఛత హీ సేవా ర్యాలీ నిర్వహిస్తున్న ఇన్‌కాయిస్ ఉద్యోగులు

వీధి కుక్కకు అంత్యక్రియలు

దుండిగల్, సెప్టెంబర్ 24: ఓ వ్యక్తి వీధి కుక్కకు అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నాడు. కుక్కలకు విశ్వాసం ఎక్కువ అనే నానుడికి బదులుగా తన ఇంటికి నిత్యం కాపలాగా ఉండే కుక్క మరణించడంతో స్థానికులకులతో కలిసి గొయ్యి తవ్వి పూడ్చిపెట్టాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌లో బొల్లమల్ల నర్సింగరావు అనే వ్యక్తి నివాసముంటున్నాడు. అయితే ఓ వీధి శునకం గత కొన్నిరోజులుగా పగలంతా బయట తిరుగుతూ రాత్రిపూట మాత్రం నర్సింగరావు ఇంటి వద్దకు చేరుకుని అక్కడే పడుకుంటూ ఇంటికి కాపలాగా ఉంటుంది. ఎవరైనా అపరిచితులు ఆ ఇంటి వైపు వస్తే అప్రమత్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఉన్నట్టుండి శునకం మరణించింది.దీంతో బావోద్వేగానికి గురైన నర్సింగరావు స్థానికులతో కలిసి బస్తీ పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో గొయ్యి తీసి అంత్యక్రియలు నిర్వహించాడు. దీంతో పలువురు స్థానికులు ఆయన చేసిన పని పట్ల అభినందనలు తెలిపారు.

వీధి కుక్కకు అంత్యక్రియలు చేస్తున్న నర్సింగరావు

బహిరంగ ప్రదేశాల్